VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • 24 జూలై 1959 • శుక్రవారం [సంచిక 105

పేజీలు 6 నయాపైసలు రిజిష్టరునెం. 193

GOVT OF ANDHRA PRADESH
NEWS PAPER REPORTS
FILE COPY

నల్లగొండ జిల్లాలో సహకార ఉద్యమాభివృద్ధికి రు 5 లక్షల కేటాయింపు

హైదరాబాద్, జూలై 22

నల్లగొండ జిల్లాలో 1959-60 లో సహకార ఉద్యమాభివృద్ధికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 5 లక్షల 12 వేల కేటాయించింది

విద్యలో భాగంగా సమాజ వికాస కేంద్రాల, సహకార విధానాల అధ్యయనం

మైసూర్, జూలై 28

సమాజ వికాస కేంద్రాలు, సహకార విధానం గురించిన అధ్యయనం విద్యావిధానంలో ఒక భాగం కావాలనీ, అన్నదే యువజనులలో ఈ ఉద్యమాల గురించి ఆసక్తి పెంపొందుతుందనీ ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి టి కృష్ణమాచారి నేడిక్కడ సమాజ వికాస కేంద్రాల వార్షికోత్సవ సభను ప్రారంభిస్తూ అన్నారు.

'కేరళ ప్రత్యక్షచర్య తిరుగుబాట్లకు, అరాచకానికి నాంది ప్రస్తావనే

ఎన్నికల్లో ఓడిపోయిన దుగ్ధతో ఇట్టి ఉద్యమం తలపెట్టడం అక్రమమని 61 మంది ఒరిస్సా హైకోర్టు న్యాయవాదుల ప్రకటన

కటక్, జూలై 22

చట్టరీత్యా అధికారంలోకి వచ్చిన కేరళ ప్రభుత్వాన్ని ప్రత్యక్షచర్యద్వారా పడదోయడానికి చేసేయత్నం, దేశంలో, ఆ తరువాత, తిరుగుబాట్లకు, అరాచకానికి నాంది ప్రస్తావన అవుతుందని ఒరిస్సా హైకోర్టు న్యాయవాదులు 61 మంది నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ ప్రకటనను అడ్వొకేట్ శ్రీ పాచ్. కానుంగో నేడు పత్రికల వారికి విడుదల చేశారు. శ్రీ కానుంగో పూరీ జిల్లా జడ్జి, ఒరిస్సా స్వతంత్ర పార్టీ కార్యదర్శి కూడా. ఈ సంయుక్త ప్రకటనను నేటి రాత్రి రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, కేరళ ముఖ్యమంత్రికి పంపిస్తారని ఆయన తెలియజేశారు

ప్రకటనలో వారిలా తెలియజేశారు

"పరిశీలకార్లమైన మేము ఏ పక్షానికీ వ్యతిరేకంగానైనా అందోళన చేయడానికి స్వేచ్ఛకలిగి ఉన్నాయి ప్రజల యిబ్బందులను తొలగించే నిమిత్తం అందోళన చేయవచ్చు. కాని ఎన్నికలలో ఓడిపోయామనే దుగ్ధతో మాత్రం ప్రత్యక్షచర్య ప్రారంభించితే అది ప్రజాస్వామిక విధానంలోని ప్రాథమిక సూత్రాలను బాహాటంగా, పిచ్చుల పిడిగా, వ్యతిరేకించడమే అవుతుంది.

చట్టరీత్యా ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని పడదోయాలనే ఉద్దేశ్యం లో పలు పెట్టుకొని ప్రజల్లో కాంగ్రెస్ నాయకత్వాన కేరళ ప్రతిపక్షాలు హింసాకాండకు పూనితే, ప్రజా శ్రేయస్సు పేరుతో ప్రజాతంత్ర విరుద్ధ పద్ధతులను అవలంబిస్తే అది ప్రజాస్వామ్యాన్ని బలిచేయడమే అవుతుంది.

అందుచే అటువంటి ప్రత్యక్ష ఉద్యమాన్ని నిరసించాలి. అధికారంలో ఉండే పార్టీ అయిదు సంవత్సరాల గడువు ముగిసేవరకు పరిపాలన చేయనివ్వాలి"

కేరళ ప్రతిపక్షాల దుశ్చర్యలు

ఒక పౌరుని ఆహుతి

త్రిసూర్, జూలై 22

కేరళ ప్రతిపక్షాలకు చెందిన వాలంటీర్లు కత్తితో పొడిచి గాయపడ్డ శ్రీ పైలప్పన్ నేడు ఆస్పత్రిలో చనిపోయారు ఈయనను జూలై 18 వ జిల్లా ఆస్పత్రిలో చేర్చారు ఆయనతో పాటు మరో యిద్దరు వ్యక్తుల్ని కూడా కత్తులతో పొడిచి గాయపరిచారు కేరళ పోలీసులు రిజిస్టరు చేశారు.

పశ్చిమ రాజ్యాల ధోరణి శాంతికి ప్రమాదకరం

గోముల్కా, క్రుశ్చేవ్ ల సంయుక్త హెచ్చరిక

వార్సా, జూలై 22

"అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశంలో పశ్చిమ రాజ్యాల ప్రభుత్వాలు అనుసరిస్తూన్న వైఖరి, పరిస్థితి మరింత విషమించేందుకు దారితీయవచ్చును. ఇది యూరప్ శాంతికి ఎంతైనా ప్రమాదభరితం" అని సోవియట్ ప్రధానీ, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శీ అయిన నికితా క్రుశ్చేవ్, పోలెండు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అయిన వ్లాడిస్లావ్ గోముల్కా నేడు వార్సాలో ఒక సంయుక్త ప్రకటనచేస్తూ హెచ్చరించారు.

ఈ సంయుక్త ప్రకటన పోలెండు జాతీయ విముక్తి దినోత్సవంనాడు వెలువడింది.

ఆ ప్రకటనలో ఇద్దరు నాయకులూ ఇంకా ఇలా అన్నారు

"అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గుదలకు శిఖరాగ్ర సమావేశం తప్పకుండా దోహదకరం కాగలదు.

"జర్మన్ ప్రజా రిపబ్లిక్ (తూర్పు జర్మనీ), తదితర సోషలిస్టుదేశాలు ఎంతో సహకారాన్ని కలుపుకున్నాయి అయినప్పటికీ, పడమటి బెర్లిన్‌తో పశ్చిమ రాజ్యాల ఆక్రమణ ఇంకా కొనసాగడం అనే అసహజ పరిస్థితి అంతరాయంగా ఉన్నట్లయితే, అప్పుడు, పడమటి బెర్లిన్‌లోని ఆ అసహజ పరిస్థితిని అంత మొందించేందుకు, తమపార్శ్వభూమి రాజ్యాలపరిధిలో తూర్పు జర్మనీ తీసుకోగల చర్యలను పోలెండూ, సోవియటూ పూర్తిగా బలపరచగలవు"

కేరళకు బెంగాల్ కాంగ్రెస్ ప్రతినిధివర్గం

కలకత్తా, జూలై 22

కేరళ పరిస్థితుల పరిశీలనకు పశ్చిమ బెంగాల్‌నుండి ముగ్గురు సభ్యులతో ఒక ప్రతినిధివర్గాన్ని పంపిస్తున్నట్లు ప్రకటించింది కాంగ్రెస్ సంఘం ప్రదేశ్. ఈ ప్రతినిధివర్గం ఒక వారంలో కాలం అక్కడ పర్యటన జరుపుతారు.

కేరళలో 'అహింసావాదుల' కృత్యాలు!



జూలై 2 వ తేదీ రాత్రి తగులబెట్టిన పజంగాడన్ ఎల్. పి ఎస్ స్కూలు.

కేరళలో నేడు ప్రతిపక్షాలు జరుపుతున్న అనేక భీభత్స కార్యక్రమాలకు మచ్చుతునక!

పశుప్రవృత్తికి నిదర్శనం

హోనాయ్, జూలై 22

ఇటీవలే వైదాకోలో నివసించే ఒక ముంది అమెరికన్ల ఒక వియత్నాం కుటుంబ కట్టు ప్రవృత్తిలో వ్యవహరించి, ఆమెను తీవ్రంగా చెరిచినట్లు వైదాక్ వార్తలు తెలుపుతున్నాయి

ఈమెపేర సూయెన్ వైయూనెక్ వయస్సు 29 సంవత్సరాలు ఈమె ఒక సినిమాకు వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది ఈమె ఒక గొందిలోనుంచి వస్తూండగా ఆ అమెరికన్లు పట్టుకుని దగ్గరలో వేస్తున్న ఒక భవనం లోకి బలవంతాన ఈడ్చుకు వెళ్లారు మరీరీతిగా చెరిచారు తర్వాత ఆమె పారిపోతూండగా బట్టలు చిరిగిపోయాయి వెంటనే ఒక అమెరికన్ ఆమెను వెంబడించి, కాళ్లతో రాయిపోట్లు పొడిచాడు వెంటనే ఆమె పడిపోయింది శరీరంలో రక్తం మడుగులయింది ఆ అమెరికన్ దుండగుణ్ని కఠినంగా శిక్షించవలసిందిగా దక్షిణ వియత్నాం పౌరులు ఏకగ్రీవంగా అందోళన చేస్తున్నారు.

(సరసైగా వార్తాసంస్థ)

అస్సాం సరిహద్దుల్లో పాక్ సైన్యసమీకరణ

సరిహద్దు పొడుగునా అనేక ప్రాంతాలలో కందకాలు త్రవ్వకం

షిల్లాంగ్, జూలై 22

భారతప్రాంతంలోని ద్వాకీకి ఎదురుగా తూర్పుపాకిస్తాన్ సరిహద్దు పొడవునా పాక్ సైన్యాలు దురాక్రమణ సన్నాహాలుచేస్తూన్నారని, అధికారవర్గాల ద్వారా ఇక్కడకు అందినసమాచారాన్నిబట్టి తెలుస్తుంది.

భారత సరిహద్దుల్లోని జప్లాంగ్ దిక్కుగా పాక్ సాయుధ దళాలకు ఆయుధ సామగ్రిని విపరీతంగా కేంద్రీకరిస్తున్నట్లుకూడా తెలియవచ్చింది

బకర్తిలాకద్ద కొత్తగా కందకాలు, గస్తీకేంద్రాలు నిర్మిస్తున్నారనీ, ఆయుధ సామగ్రి, మందుగుండు సరఫరాకు వీలుగా రోడ్లను నిర్మిస్తున్నారనీ తెలుస్తుంది

తేలికరకం మర తుపాకులతోను, తుపాకులతోను సరిహద్దులోని అనేక భారతీయ గ్రామాలపై కాల్పులు జరుపుతున్నారు

మిడ్నాపూర్ జిల్లాలో 350 మంది అరెస్టు

పశ్చిమ బెంగాల్ ఆహార విధానానికి అసమ్మతిగా ప్రదర్శనలు జరిపినందుకు

కలకత్తా, జూలై 21

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహార విధానానికి వ్యతిరేకంగా నిన్న మిడ్నాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ప్రదర్శనలు జరిగాయి. పోలీసులు 350 మంది ప్రదర్శకులను అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో చాలమంది మహిళలుకూడా వున్నారు.

మిడ్నాపూర్, తదితర సబ్‌డివిజనల్ కట్టడాల్లోనూ కోర్టులముందు బ్లాక్ డెవలప్‌మెంటు కార్యాలయాల ముందుప్రదర్శనలు జరిగాయి జిల్లాలోని అనేకప్రాంతాలలోనూ ఇదేవిధమైన ప్రదర్శనలు జరిగాయి ప్రభుత్వ ఆహార విధానాన్ని నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దపెట్టున నినాదాలు యిచ్చారు.

అరెస్టయినవారిపై కేసులు పెట్టి ఒక్కొక్కరికి రు 10 లు నుండి రు 20 లు చొప్పున జరిమానాలు విధించారు. జరిమానా చెల్లించకపోతే, నెలరోజులు జైలు శిక్ష అనుభవించాలన్నారు.

జరిమానాలు చెల్లించ నిరాకరించటంతో అందరినీ జైలుకు పంపారు.

కేంద్రం వైఖరి నిరసిస్తూ కడపలో ఊరేగింపు, సభ

కడప, జూలై 22

తుండపోసగా వర్షం కురుస్తున్నప్పటికీ, నిన్న ఇక్కడ జరిగిన కేరళ దినోత్సవ సందర్భంలో వేయి మందికిపైగా పట్టణ ముఖ్యవీధుల్లో "కేరళలో కేంద్రజోక్యం కూడదు," "నంబూద్రిపాద్ జిందాబాద్" మొదలగు నినాదాలతో ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో స్త్రీలుకూడా పాల్గొన్నారు. తరువాత రాత్రి 8 గంటలకు 8 వేల మందితో బహిరంగసభ జరిగింది.

సభకు శ్రీ అల్లాభక్షరెడ్డి అధ్యక్షత వహించారు ఆంధ్ర విద్యార్థి సంఘ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి, కడపజిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కేశవరామిరెడ్డి ఉపన్యసించారు. కేరళలో ప్రతిపక్షాలు పాల్గొన్న ప్రత్యక్ష కార్యక్రమాలకు నిరసన తెల్పుతూను, కేరళలోఅన్ని పక్షాలవారు కలసి సంప్రతింపులు జరిపేలా కృషి చేయవలసిందని ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తిచేస్తూను, సభ ఆమోదించింది.

కేరళ సమస్యపై ఢిల్లీలో సంభాషణలు

న్యూఢిల్లీ, జూలై 2

ప్రధాని నెహ్రూ నేడు హోంశాఖ మంత్రి శ్రీ పంత్‌తో కలుసుకొని కేరళ సమస్యను చర్చించారు కేరళప్రతిపక్ష నాయకులతో తాను జరిపిన సంభాషణ గురించి శ్రీ నెహ్రూ శ్రీ పంత్‌కు వివరించినట్లు తెలుస్తుంది.

ఒక్క రూపాయలో హైద్రాబాద్ పారిపెక్నిక్ రాఫిల్ టికెట్టుకొని

85,000 రూపాయలు గెలువండి

శ్రీ ఎ కాశేశ్వరరావు అధ్యక్షతన బహు ప్రజాసమక్షమున 15-8-59 తేదీన హైద్రాబాదు పట్టణమున నిజాం కళాశాల ఆవరణమునందు లాటరీ తీయబడును

టిక్కెట్లు 27-7-59 తేదీవరకుమాత్రమే అమ్మబడును

టిక్కెట్టు ఒకటికి ఒక్కరూపాయి ప్రకారమున్నూ పోస్టేజీకి అదనముగా 0-15 నయాపైసలున్నూ పంపుచూ వారి పూర్తి అడ్రసులను తెలిపిన యెడల టిక్కెట్లు పోస్టుద్వారా పంపబడును

M O లు 27-7-59 వరకు తీసుకొనబడును

అడ్రసు వి శివనాగిరెడ్డి, ఏజంటు, C/o రాఖీల్ కమిటీ, స్టోన్ హౌస్, సాయిఫాబాద్, హైద్రాబాద్-4

GOOD JOBS WITH GOVT HELP

మద్రాసు, తిరుచ్చి మధుర విజయవాడలలో ప్రభుత్వ సహాయంగల పరిశ్రమలలో మొదటి నెలకు రు 100 న్నూ అటుపైన 6 యేండ్లలోగా రు. 200 లేక అంతకు పైగా సంపాదించగలరు. 3 నెలల సాంకేతిక శిక్షణ ప్రభుత్వ పరీక్షలు తేరు ఎస్ ఎస్ ఎల్ సి చదివినవారు (పరీక్ష అయినవారు లేక తప్పినవారు) చేర్చుకొనబడుదురు ఉద్యోగము ఇతరు ఈ శిక్షణ - ఉద్యోగము కలిసిన విధానము వలన ప్రభుత్వ సహాయం గలదు మద్రాసు, మధుర, విజయవాడలందు శిక్షణ ఇవ్వబడును మీకు ప్రభుత్వంలో సుమస్తాలు, పాఠశాలలోని ఉపాధ్యాయులు వగైరాలకంటే మంచి అర్హత అవకాశములు గలవు

THE WORK OF THIS COLLEGE IS HIGHLY APPRECIATED BY MINISTERS & CHIEF ENGINEERS

ప్రాస్పెక్టస్ - దరఖాస్తుపారము వెల ఒక రూపాయి. స్వయంగా లేక మనియార్డరు ద్వారా చెల్లించి, పొందవచ్చును మీ పేరు, అడ్రసు, పెద్ద అక్షరాలలో ఎం ఓ. కూపనులో వ్రాయవలెను మీకు ఇంగ్లీషు, అరవం, లేక తెలుగు భాషలో యే భాషలో ప్రాస్పెక్టస్ కావలెనో వ్రాయవలెను వివరములకు

Principal, MADRAS COLLEGE OF ENGINEERING,
(Post Box No 2707)
97 Swamy Naicken Street, Chintadripet, MADRAS-2

మాస్కోకు అమెరికా ఉపాధ్యక్షునిపయనం

రష్యా నాయకులతో చర్చలకు సంసిద్ధత

బాల్టిమోర్, జూలై 21

అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఈవేళ రాత్రి విమానంలో ఇక్కడనుండి మాస్కోకు బయలుదేరారు.

ఆయనతోపాటు ఆయన భార్య, కనీసం మన్నెగుందిఅధికారులుకూడా ప్రయాణం చేస్తున్నారు.

వీరు రేపు మధ్యాహ్నం మాస్కో చేరతారు మరుసటిరోజు శుక్రవారం మాస్కోలో అమెరికా జాతీయ ప్రదర్శనానికి నిక్సన్ ప్రారంభోత్సవం చేస్తారు

నిక్సన్ సపరివారంగా సోవియటులో పదిరోజు అంటారు లెనిన్‌గ్రాడ్ పరకాన్నీ, సైబీరియా ప్రాంతంలో కొన్నిచోటు పరకాలను సందర్శిస్తారు.

బాల్టిమోర్ విమానాశ్రయంనుండి బయలుదేరేముందు నిక్సన్ విమానాశ్రయంలో మాట్లాడుతూ ఇలా అన్నారు

నాయకులతో కూడుకున్న శాంతిని సాధించేందుకు అధ్యక్షులు ఐసెన్‌హోవర్ అనుసరిస్తున్న విధానాన్ని అమెరికా ప్రజలు యావత్తూ బలపరుస్తున్నారని సోవియట్ నాయకులకు నమ్మకం చేయదలచుకున్నాను.

సోవియటు, అమెరికాలకు మధ్య ప్రధానమైన విభేదాలు కొన్ని ఉన్నాయి.

ఉభయదేశాల మధ్యనున్న సమస్యలను గురించి సోవియట్ నాయకులతో చర్చించేందుకూ, వాటి నిగురించి అమెరికా అభిప్రాయాలను వివరించేందుకూ నేను సిద్ధంగా ఉన్నాను

సోవియట్ నాయకులతో చర్చలలో నిర్మొహమాటంగా మాట్లాడదలచుకున్నాను.



విశాలాంధ్ర

శుక్రవారం 24-7-1959

విశ్వావసు నామ సంవత్సర
ఆషాఢ
బహుళ పంచమి తె. 5-11
పూర్వాభాద్ర రా. 9-13

ప్రమాదాన్ని ఎదిరించండి!

కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకోక తప్పదనే అభిప్రాయం కలిగించడానికి రోజూ ఢిల్లీనుండి పత్రికా వార్తలు ముమ్మరంగా వస్తున్నాయి కాని ఆ జోక్యం ఎటూ జరిగిపోయేదేనని భావించి ప్రజలు ఉదాసీనత వహించడం ప్రమాదకరం.

ప్రజాస్వామిక శక్తుల అపార అండదండల నాధారం చేసుకొంటే కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గం ఏర్పడ్డది. కేంద్రం దయాదాక్షిణ్యాలమీదఆయితే అసలు అటువంటి ప్రభుత్వం నెలకొనేదేగాదు

దేశంలో పాలకవర్గపార్టీగా వున్న కాంగ్రెసు పార్టీ "న్యాయాసి"కీ, తీర్పులూ కేరళ ప్రభుత్వ మనుగడ విషయం వదలితే, ఆ ప్రభుత్వం యీనాడుగాదు ఏనాడో అంతరించి వుండేది. ఆ పార్టీనాయకత్వాన నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ జోక్యం ఇంతకు ముందెప్పుడో జరిగిపోయి వుండేది

అవకాశం వచ్చినప్పుడల్లా జోక్యం కలిగించుకుందామనే ప్రయత్నాలు గతంలో అనేకసార్లు జరిగాయి.

విద్యాసంస్కరణబిల్లుకు వ్యతిరేకంగా చెలరేగిన ఆందోళనను ఆధారం చేసుకొని జోక్యం చేసుకోవాలని 1957 లో కేంద్రం ప్రయత్నించింది. 1958 లో కాంగ్రెసు కార్యవర్గం అఖిలభారత కాంగ్రెసుకమిటీలు కేరళ ప్రభుత్వాన్ని ఖండిస్తూ తీర్మానాలు చేశాయి. దేశవ్యాపితంగా కమ్యూనిస్టుమంత్రివర్గంపై దుష్ప్రచారం చేయడానికి పిలుపిచ్చాయి. ప్రజాస్వామికశక్తులు ఏమరపాటుగా నున్నట్లయితే యిప్పుడు ప్రతిపాదించబడుతున్న జోక్యం అప్పుడే జరిగిపోయేది.

పైకి ఎన్ని తుష్ణీభావాలు పలికినా యీ సంవత్సరం కేరళ ప్రతిపక్షాలవారు తలపెట్టిన విధ్వంస కార్యక్రమ ప్రారంభానికి అవకాశమూ, ఆదరణ యిచ్చినది కాంగ్రెసు నాయకత్వమే ఆ విధ్వంస కార్యక్రమాన్ని దేశమంతా ఖండించడంతో మరొక దిక్కుకు ముఖం దాటువేసి ఎన్నికల వినాదాన్ని కాంగ్రెసు నాయకత్వం ముందుకు తెచ్చింది. ఆ రూపంలో తన జోక్యానికి ఆమోదముద్ర పొందాలని కాంగ్రెసు నాయకత్వం ఆశించింది. శాంతిదూతలుగా కేరళ వెళ్లివచ్చిన కాంగ్రెసు పెద్దలందరు - ప్రధానమంత్రితో సహా - ప్రజల ఏ యితి బాధలూ సంబంధం లేకుండా జరుగుతున్న విధ్వంస కార్యక్రమానికి ప్రజా వెల్లువఅని నానుకుణంచేసి తమ పలుకుబడిని దుర్వినియోగం చేశారు ఆ విధ్వంస కార్యక్రమం మరింతగా అభివృద్ధిగావించి కేంద్రం జోక్యం కలిగించుకోవడానికి అవకాశాలు లెక్కువగా ఏర్పడరాయనే ఆశకు ఆస్కారం కలిగించారు.

ఇంతవరకు కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం నిలబడి వున్నదంటే అందుకు ఆ ప్రభుత్వం వెనకనున్న ప్రజాబలంకారణం. ఆ ప్రభుత్వ నైఖరిలో గల రాజకీయ, నైతికబలం కారణం కమ్యూనిస్టుపార్టీతో ఏకీభవించినా, ఏకీభవించకపోయినా కేరళప్రభుత్వ రక్షణరమస్యను రాజ్యాంగచట్ట రక్షణసమస్యగాను, ప్రజాస్వామిక రక్షణ సమస్యగాను భావించి విజ్ఞత, దూరదృష్టి కలిగిన ప్రముఖులు, పత్రికలు తాము ఏ పార్టీకి చెందినా ఎలుగెత్తి, కేరళ సమస్యపై కాంగ్రెసు నాయకత్వాన్ని మందలించడం కారణం

ఆవిధంగా న్యాయాన్ని నిలబెట్టిన ప్రజాస్వామిక శక్తులు యిప్పుడు ఆ న్యాయాన్ని జారవిడుపజాలవు కేరళలో కేంద్రం జోక్యం కలిగించుకునే ప్రమాదకర సూచనలు ఎక్కువగా వస్తున్న మాట వాస్తవం కనుకనే ఉపక్రమించి పూనుకునేందుకు యిది సమయం గాదు. కేంద్రం ఎటూ జోక్యం కలిగించుకుంటుందనే భావానికి తావివ్వనూకూడదు ప్రమాదం జాస్తి అయింది కనుక నేనెక్కువమొలకువ ప్రదర్శించడం అవసరం. ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కోరుకునే పీడిత ప్రజలు, ఆ న్యాయాన్ని శాంతియుతంగా పార్లమెంటరీ ప్రజాస్వామికపద్ధతిని సాధించుకుందామని ఆశించే ప్రజాస్వామిక శక్తులు మరింతగా మేల్కొనవాలి కేరళ సమస్యలో కేంద్రం జోక్యం వినాశకరమని ఎలుగెత్తి చాటాలి గతంలోవలె నేడూ అటువంటి దుష్ప్రయత్నాలను ఓడించడానికి ముందుకు రావాలి.

'కేంద్రంజోక్యం' అనేదుర్గాన్ని ఎల్లరూ ఎదిరించండి

గుంటూరు సభలో శ్రీ బసవపున్నయ్య ప్రసంగం

గుంటూరు, జూలై 22

"రానున్న రెండు వారాల్లోనూ మనదేశంలో జరుగబోయే ఘటనలు అత్యంత ప్రధానమైనవి వాటి ప్రభావం దేశ చరిత్రలో దీర్ఘకాలం నిలిచి వుంటుంది కనుక, కలంతోనూ, నోటితోనూ ప్రదర్శనలతోనూ కేరళలో కేంద్రం జోక్యం అనే దుర్గాన్ని ఎదుర్కోండి. ప్రజాతంత్ర పద్ధతులను కాపాడండి" అని నిన్న యిక్కడ జరిగిన గొప్ప బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు

నిన్న సాయంత్రం గుంటూరులోని స్వరాజ్య మైదానంలో కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహం ముందు జరిగిన కేరళలోని ప్రతిపక్షాల చర్యలను నిరసిస్తూనూ, శ్రీ నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని బలపరుస్తూనూ 15 వేలమందితో గొప్ప బహిరంగసభ జరిగింది

సభలో భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు, ప్రముఖ న్యాయవాది శ్రీ జి నారాయణరావుగారు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణగారు వుపన్యసించారు

సభకు ముందు 2500 మందితో వూరేగింపులో "కేరళ ప్రభుత్వం రద్దుచేయాలి", "కేరళలో కేంద్ర ప్రభుత్వం జోక్యం నిరసించాలి", "కేరళలో ప్రతిపక్షాల చర్యలను ఖండించాలి", "రాజ్యాంగాన్ని అందరికీ సమానంగా వర్తింపజేయాలి", "ప్రజాస్వామ్యం కాపాడుకోవాలి" మొదలగు నినాదాలతో 3 గంటలపాటు వూరేగింపు జరిగింది

సభలో శ్రీ బసవపున్నయ్యగారు యిలా ప్రసంగించారు.

"నేను యీ మధ్య కేరళ రాష్ట్రానికి కొందరుపార్టీ బృందాన్ని పంపాను ఏమిటి కేరళలో జరుగుతున్నది? ఎందుకీ వుద్యమం? అనేది మనం చూడాలి. కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి రాకపూర్వం 10 సంవత్సరాలు కేరళలో కాంగ్రెస్, పి.యస్.పి రాష్ట్రపతి పాలనలను అనేకసార్లు ఆ రాష్ట్ర ప్రజలు చవిచూచారు అటూఇటూ పటు తిరగేసి కొట్టి చూచినా వోటిమోత మ్రోగింది వారికొకటి మొన్నటి ఎన్నికలలో కమ్యూనిస్టుల ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారు. ఇంకొకటి, మరొకటి 2½ సంవత్సరాలు మరో పార్టీకూడా ఆ రాష్ట్రంలో అధికారంలో వుండలేకపోయింది. ఆ పని ప్రభుత్వాన్ని ఏర్పరిచే మందు దీన్ని రానివ్వాలా? అక్కరలేదా? అని చాలా మంది కేంద్రంలోని పెద్దలు ఆలోచించారు 2 వోట్ల మెజార్టీతో యిదెంత కాలం వుంటుందిలే అని నిశ్చయం చేసికొని ఏర్పరచనివ్వాలని. న్యాయబద్ధంగా ప్రతిపక్షాలు కూడా కూలుస్తామని అనాడు ఏర్పరిచ్చిన విమర్శలు బహిరంగంగా ప్రకటించారు ఈనాడు ప్రజాస్వామిక న్యాయకుడ్డనని చెప్పుకుంటూ, ఒప్పుకు కాంగ్రెసు నాయకుడుగాని, మరొకప్పుడు మరొకరకంగానూ, బహుశా అవకాశముంటే యిక ముందు కమ్యూనిస్టుగానా చెప్పుకుణికాలగల్గిన నీతి నిజాయితీ లేని పెద్ద మనిషి పట్టంతానుపిల్లై వారికి వంతపాడుతున్నాడు తాము తప్ప మరెవ్వరికీ పరిపాలించే హక్కు లేదనుకునే కాంగ్రెస్, ఆతరువాత స్వతంత్ర పార్టీ వాయిర్ సొసైటీ- వీరికి తోడయ్యారు తలా ఒకసారి యీ 2½ సంవత్సరాలలోనూ అనేక విఫల ప్రయత్నాలు దేశాన ప్రతి మంచిపనికీ విరుద్ధతకు చూపుతున్నారు ఆ ప్రభుత్వం మంచిపనులు చేస్తూ పూర్తిగా 5 సంవత్సరాలు గనుకవుంటే యిక శాశ్వతంగా తాము పరిపాలనకు రాజీనామా పార్టీ గద్దెలు మొదలెట్టారు

కేరళ మంత్రులు ప్రతి మనుష్యుడు జాగ్రత్తగా పరిశీలించి న్యాయంగా పరిష్కరించుకున్నారు విద్యాసంస్థలు, భూ సంస్కరణల చట్టం అట్టిది

స్కూలు యజమానుల కమిషన్ పోలోందని కేంద్రీకృతులు, భూములు పోతున్నవని జాయిరీ భూస్వాములు, యీ బాధితులు గద్దెలు పడుతున్నారు పిచ్చి పట్టి, కుల తత్వం రెచ్చగొట్టి అరాచక చర్యలతో బజారుకెక్కారు దానికి విముక్తి యుద్ధమని పేరుపెట్టారు.

దీన్ని అదరాగా తీసుకునే ప్రధాని నెహ్రూకూడాఎన్నికలు జరపాలంటూ విజ్ఞప్తిచేస్తున్నారు ఈయూత్రం అందరికీ, అన్ని రాష్ట్రాలకూ వర్తింపజేస్తే నంబూద్రిపాద్ ప్రభుత్వానికి కూడా అభ్యంతరంలేదు కాని యిది కేరళలోని ప్రస్తుత ప్రభుత్వానికొక్కదానికే పరిమితం ఇదేమి న్యాయమో ఆలోచించండి!

పాకిస్థాన్, బ్రహ్మ, కాయ్‌లాండ్ లాంటి దేశాలలో పైనియాంత్రిత్వాలు వస్తున్నాయి ఇక భారతదేశంలోకూడ ప్రజాస్వామ్యం యిలాంటిరూపం తీసుకుంటే ఏ దేశలో ఏ తీరుగా తయారౌతుందో తేలిగ్గానే తెలుసుకోవచ్చు.

పంజాబ్‌లో 18 వేలమంది రైతాంగం అధికపన్నులకు వ్యతిరేకంగా వైభవాన్ని గ్రామగ్రామానా తీవ్ర నిర్బంధవిధానంపెట్టి నానా రకాల హింసలకు గురిచేశారు మరి కేరళలోనో! యింత ఆందోళనచేసినా పొద్దున్నే కట్టుబోటం, సాయంత్రం కదలటం, మళ్లాఅయితే ఒక బారామో 15 రోజులో వైరు విధించటం తప్ప, మరొకశిక్ష లేదు. పంజాబ్‌లాగా కేరళలో ప్రభుత్వ నిర్బంధ విధానం ప్రవేశపెట్టి వుంటే యీ బాటికి ఆ ఉద్యమమూ, ఉద్యమకారులూ ఎక్కడుండేవారో? 'విడ్జ్' సంపాదకులన్నట్లు యిదిగూడా యుద్ధంతో ఎక్కడోటిలాదు నెహ్రూగారికిండ్లకు పంజాబ్ పోరాటం ఒకరకంగానూ, కేరళపోరాటం మరొకరకంగానూ కన్పిస్తోందిమరి.

కేరళప్రభుత్వం ఇంతవరకు ఒక్క విషయంలోకూడా రాజ్యాంగ వ్యతిరేకమైన పని చేయలేదు చట్టవిరుద్ధ చర్యలు అంతకంటే చేయలేదు అలాంటిదాన్ని చట్టవిరుద్ధంగానూ, రాజ్యాంగ విరుద్ధంగానూ, రద్దు చేయబూనటమంటే ఎవరు చట్టవ్యతిరేకులో, ఎవరికి రాజ్యాంగంపై నమ్మకం లేదో, ఎవరికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదో ఎరికించడే ఈ పద్ధతి నిండాగలాగే పాగితే, అది కాంగ్రెసుకుతప్పక శిక్షగా పరిణమిస్తుంది. ఆ రకంగానే ఒరిస్సా, పంజాబ్, ఆంధ్రలలోకూడా ఎన్నికలు ఎందుకు జరుపరు?

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంమీద నిజంగా నమ్మకం వుంది కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే మూడికి 51 మందికి పైగా ప్రజల అభిమానం పొందగలదనే ధైర్యం మాకుంది మా యీ కార్యక్రమాన్ని ప్రతిక్కదోకకు మలపాలనే దుర్బుద్ధితోనే కాంగ్రెస్ పెద్దలు కొందరు యిలాంటి చర్యలు ప్రోత్సహిస్తున్నారు.

దేశ భవిష్యత్తుకే సంబంధించినది కేరళ సమస్య

ఈ సమస్య ఒక కమ్యూనిస్టుపార్టీకీ, కేరళ ప్రభుత్వానికీ సంబంధించినదే కాదు. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలనే తేలేసరుకన్న యిది దేశ పురోగమనం, సమస్యా విధానాలు వీటన్నింటికీ చెందిన సమస్య యిది మేము కమ్యూనిజం కొరకు ఈ దేశంలో 25 సంవత్సరాల నుండి కృషిచేస్తున్నాం. యిక ముందు కూడా కృషిచేస్తాం. ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం ఒకప్పుడు గెల్చినా, ఇంకొకప్పుడు ఓడినా ప్రజలే మా కు ఓటుచేస్తున్నారు పెరుగుతున్నారేకప్ప తరగటంలేదు గెలిచినా ఓడినా మేము ప్రజల్లో పనిచేస్తుంటాం చరిత్ర చెబుతున్న సత్యమిది ఈనాడు శ్రీ గాడ్గిల్, శ్రీ రాజగోపాలాచారి, శ్రీ దేశముఖ్ లాంటి అనేకమంది ప్రముఖులు కేరళలో జోక్యం చేసుకొని రాజ్యాంగాన్ని కాలరాయ వద్దంటున్నారు రాష్ట్రపతి పాలన కేరళలో జరుగకూడదు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఇదంతా చరిత్ర చెబుతున్న సత్యమిది ఈనాడు శ్రీ గాడ్గిల్, శ్రీ రాజగోపాలాచారి, శ్రీ దేశముఖ్ లాంటి అనేకమంది ప్రముఖులు కేరళలో జోక్యం చేసుకొని రాజ్యాంగాన్ని కాలరాయ వద్దంటున్నారు రాష్ట్రపతి పాలన

రేడియో

శనివారం, జూలై 25

విజయవాడ

ఉదయము 6-30 సుప్రభాతం భక్తిరంజనం, 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు 7-15 చిత్రపు పాటలు 7-45 సంగీత శిక్షణ, 8-0 అంతా, 8-15 హిందీ పాటలు, మధ్యాహ్నం 12-30 వార్తలు, 1-0 పంచాంగ శ్రీరంగాథ్యాత్మము, 1-30 శ్యామరాజ పంచరత్న కీర్తనలు, 2-0 శ్యామరాజ పంచరత్న కీర్తనలు, 2-10 బాలబాలికల కార్యక్రమం, పాయుక్రమ 6-0 సాంఘిక నాటికలు 6-5 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామ క్షేమము, 7-0 తెలుగు 7-15 గ్రామ క్షేమము, 7-30 మహాభారత కర్ణపర్వము భారత రాజనీతి, సంధినీతి ప్రసంగం, 7-40 ఫిల్మ్ గీతాలు, 8-15 పద్మసుందరాలు - నాటిక (హిందీ) రచన పి దుర్గారావు, 8 30 చిత్రపు పాటలు, 9-0 అంతా, 9-15 హాస్యకవి పిఠాపురం (జాలిక భాగం) రచన అత, 9-30 అభా సంగీత కార్యక్రమము, 11-0 వార్తలు

హైదరాబాద్ - బి

ఉదయము 6-30 సుప్రభాత మధ్యాహ్నము 12 30 వార్తలు, 2-10 బయోలిక, 3-20 ఉయ్యాలపాట, 9-0 అంతా, 9-15 హాస్యకవి పిఠాపురం (జాలిక భాగం) రచన అత, 9-30 అభా సంగీత కార్యక్రమము, 11-0 వార్తలు

RONUK
ఎంబ్రాయిడరీ ప్లేటింగ్
సాల్టులు
టిన్, జింక్ కాపర్ కాడ్మియం
బ్రాస్, సిల్వర్
RONUK INDUSTRIES LTD
BOMBAY - 18

సెకండరీగ్రేడ్ టీచరు కావలెను
సెకండరీగ్రేడ్ పాసయిన ఒక టీచరు కనీసం ఒక సంవత్సరం కన్నా పారంపరకు మ్యాథమ్ చెప్పేందుకు కావలెను జీతం ఎంతకావలయునో తెలియజేస్తూ దాసు నెం 87, విశాలాంధ్ర, విజయవాడ 2 వ్రాయండి

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ వర్క్స్ శాఖ, నెల్లూరు
మనూరు మైనింగ్ యిన్‌స్టిట్యూట్‌కు కొట్టాలు నిర్మించుట - కూడూరు, నెల్లూరుజిల్లా
పూరించి సీలుచేయబడిన టెండర్లు ఆఫీసులో 14-8-59 న పైన వ్రాసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారి తీసుకోబడును
టెండరు డాక్యుమెంట్లు ఖరీదు రూ 10-20 న పై
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది 1-8-1959
టెండరు ధరావతు రుసుం రూ 500/-
మీర్ అహ్మద్ అలీ అహమద్‌ఖాన్, మానేజింగ్ డైరెక్టరు ఇంజనీరు, నెల్లూరు వర్క్స్ - నెల్లూరు

కేరళలో కేంద్రంజోక్యం తగదని తీర్మానాలు, మహజర్లు, తంతులు

ఆంధ్రప్రదేశ్‌లో మహోధృతంగా కేరళ వారోత్సవం

నర్సరావుపేట, జూలై 21

కేరళలో ప్రతిపక్షాలకు కట్టుబడిన శక్తులు పరిస్థితులు పాలకులే, కేంద్రం జోక్యం కల్పించుకోవటం గాని, కాలపరిమితిలోగా ఎన్నికలు నిర్వహించకుండగాని, మధ్యలో ఏర్పాటు చేయబడిన రాజ్యాంగ వ్యవస్థలను, అందులో రూపొందించబడిన ప్రజాస్వామ్య హక్కులను వ్యక్తిగతంగా తీసివేయటం గాని గుంటూరుజిల్లా నర్సరావుపేట వ్యాపారులు 18 మంది బలవంతపు ప్రకటన చేశారు

కేరళ ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని, విజయవాడ ప్రస్తుతమైన సమస్యలపై, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలేగాని కేంద్రప్రభుత్వం కేరళలోని ప్రతిపక్షాలకు సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వ్యాపారులు పేర్లు ఇవి శ్రీయుతులు కుడిశెట్టి రాంకోటేశ్వర్లు, కోగంటి సూర్యనారాయణ, దాసరి వెంకటేశ్వర్లు, టి ఎస్ ఆర్ ఆంజనేయులు, ఇ రామేశ్వరరావు, టి ఆంజనేయశాస్త్రి, ఎస్ వీరయ్యచౌదరి, ఎస్ కోటిరెడ్డి, ఎస్ ఆంజనేయశాస్త్రి, గిరిరాజు రంగారావు, పి బసవశాస్త్రి, కాశీపాటి సుబ్బారావు, ఎ వి హెచ్ సుబ్బారావు, వి శ్రీనివాసమూర్తి, ఎస్ వి ఆంజనేయులు, వి ఆర్ ప్రసాద్

నర్సాపురం

కేరళలో మధ్యంతరంలో ఎన్నికలు జరపడానికిగాని, కేంద్రం జోక్యం కల్పించుకోవడానికిగాని తగు పరిస్థితులు లేవని నర్సాపురం వ్యాపారులు వ్యవస్థీకృతులు దాట్ల కొప్పర్తి వెంకటకృష్ణం (ఎం ఎల్ ఎస్) గారు ప్రధాని నెహ్రూకు, కేరళ గవర్నరుకు ఒక విజ్ఞప్తి పంపించారు

జమ్మలమడుగు తాలూకా 1500 సంతకాలతో మహజర్లు

జమ్మలమడుగు, జూలై 20

కడపజిల్లా జమ్మలమడుగు తాలూకాలో కేరళ ప్రభుత్వాన్ని పడగొట్టుటకు కాంగ్రెసు అనుసరిస్తున్న విధానాలను విమర్శిస్తూ వివిధ గ్రామాలనుండి 1500 మంది సంతకాలతో నెహ్రూగారికి టెలిగ్రాములు పంపారు

జమ్మలమడుగు 600, పెద్దదండ్లపల్లి 400, దేవగుడి గ్రామం 800, పెద్దముడియం 100, గుమ్మనూరు 100 మొత్తం 1500 మంది తాలూకా ఎన్నికల సమయంలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు సేకరించినట్లు తాలూకానుండి 150 కార్డులు, 10 కంగుంబ కూడా నెహ్రూగారికి పంపబడినవి

ఒక్కపట్నంనుండి 100 జాబులు

ఎన్నికలద్వారా అధికారానికివచ్చిన కేరళ ప్రభుత్వాన్ని దౌర్జన్యంద్వారా కూలగొట్టడానికి కేంద్రం ప్రయత్నించడం తగదని అనంతపురం జిల్లా ఒక్కపట్నంనుండి 100 కార్డులు శ్రీ ప్రధాని నెహ్రూకు పంపారు

పుట్టపర్తి గ్రామం నుండి 100 మంది కాలు మహజరును ప్రధానికి పంపించారు

టెలిగ్రాములు

కేరళలో కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకోరాదని పండితనెహ్రూ ప్రధాని నెహ్రూగారికి ఈ క్రింది వారు గ్రామములు టెలిగ్రాములు చేశారు

ఒంగోలు తాలూకా కొత్తపట్నం పంచాయితీ అధ్యక్షుడు, కొత్తపట్నం కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి,

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎంప్లాయీస్ యూనియన్ కోశాధికారి, డివిజన్ గ్రామం,

కృష్ణాజిల్లా పడమటి గ్రామపంచాయితీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జునరావు, శ్రీ పరిపాటి రామకృష్ణ,

కృష్ణాజిల్లా వందిగానుపాలెం తాలూకా కొండపల్లి గ్రామ యువజన సంఘం కార్యదర్శి టెలిగ్రాం పంపారు

దివి తాలూకా కోటిపల్లి పెనుమర్రు పంచాయితీ బోర్డు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కొండపర్రు పంచాయితీ బోర్డు ఉపాధ్యక్షుడు, కోటిపల్లి పెనుమర్రు, తుంగపాలెం, పెదమల్లేపల్లి గ్రామములనుండి కమ్యూనిస్టుపార్టీ శాఖల కార్యదర్శులు, ప్రధాని నెహ్రూకు టెలిగ్రాములు పంపారు

రాయచోటి తాలూకా నుండి మహజర్లు, లేఖలు

రాయచోటి, జూలై 21

కేరళలో ప్రతిపక్షాల జరుపుతున్న దౌర్జన్యాలను విరమింపజేయుటకు కలుగజేసుకోవలసిందిగా ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూకు ఈ క్రింది వారు తంతులు పంపించారు

శ్రీయుతులు శ్రీనివాసరావు (డ్రైవింగు పీరబల్లి విశాల సహకార సంఘం), గాలిశెట్టి నారాయణరెడ్డి (డైరెక్టరు, లాండ్ స్కేల్ సొసైటీ) పూనాటి పెంటయ్య (లాండ్ స్కేల్ సొసైటీ), వై సుబ్బారెడ్డి (డైరెక్టరు డింగు పీరబల్లి పంచాయితీబోర్డు), రామాపురిమల్లయ్య (పీరబల్లి పంచాయితీ సభ్యుడు) పీరా సొసైటీ అధ్యక్షుడు కార్యదర్శులు అమ్మయ్య, అమ్మయ్యగారు, పరిశీలకులు అమ్మాయ్ (రాయచోటి తాలూకా కొలాయ కమ్యూనిస్టు యూనియన్ కార్యదర్శి), కొల్లాల కృష్ణమూర్తి (అధ్యక్షుడు, రాయచోటి తాలూకా రైతుసంఘం), బొట్లచెర్వు సంగిరెడ్డి (యం వి కంట్రాక్టరు), కె రాజు రాజు (కార్యదర్శి, రాయచోటి తాలూకా రైతుసంఘం)

ఈ క్రింది గ్రామపంచాయితీబోర్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూడ టెలిగ్రాములు పంపారు

దిన్నె కొండు, పుల్లంపల్లె, కాట్నేపల్లి, యర్రగుడి, ఓబిదేవుడు, గోనుపల్లి, పాలిచేరపల్లె, బ్రాహ్మణ యర్రగుడి, పన్నిపుంట్ల, పర్నూతల, అరిపిడు

ఈ క్రింది గ్రామాలు మహజర్లపై సంతకాలు చేయించి ప్రధానికి పంపారు

రాయచోటి పట్టణం 600, పంగి పర్తి గ్రామం 400, పీరబల్లె గ్రామం 600, పాలిచేరపల్లె గ్రామం 800, పన్నిపుంట్ల 400

ఇప్పటికి రాయచోటి తాలూకా నుండి 60 కార్డులు, 8 టెలిగ్రాములు, 8 లేఖ సంతకాలు ప్రధాని నెహ్రూకు పంపినారు

అల్లూరులో

అల్లూరు, జూలై 21

నెల్లూరుజిల్లా అల్లూరులో సంపూర్ణ హర్తాళ్ జరిగింది పంచాయితీ అధ్యక్షులు శ్రీ లి [illegible] సమీపించారు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ ముఖ్యులు శ్రీ శేషయ్య, శ్రీ రెడ్డియా కుందిరిగారు రెడ్డిగారు తాయారమ్మ అల్లూరులో బలపరుచుండి నేటివిగా ప్రచారం జరిగిన ఫలితంగా నెల్లూరు, కావలి పోయే బస్సులు పూర్తిగా నిలిచిపోయినవి అంగడ్లు, సైకిళ్లు, జూరగాయలు మార్కెట్టు, హోటళ్లు, కుందుల పాపులు, కొండలరావి మూసివేశారు కూర్చోకు పిల్లలు పోవడం లేదు

ఇందుపూరులో

ఇందుపూరులో తాలూకా కైరు సంఘ అధ్యక్షుడు శ్రీ ఏలూరు కేశవరావయ్య, శ్రీ లక్ష్మారెడ్డి కైరు తాలూకా రెడ్డిగార్లు తాలూకాలోని 60 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు హర్తాళ్ జరిగారు

పుసిలి పంచాయితీ అధ్యక్షులు శ్రీ పుసిలి వెంకటరమణయ్యగారు గూడా యీ కార్యక్రమంలో పాల్గొన్నారు

గ్రామస్థులంతా గ్రూపు మీటింగులు జరిపి తాలూకా కైరు సంఘ అధ్యక్షులు శ్రీ ఏలూరు కేశవరావయ్యగారు ఉపన్యసించారు

గూడూరులో హర్తాళ్

గూడూరు, జూలై 22

గూడూరులో నిన్న ఒక మహాసభ నిర్వహించి యూనియన్ కార్యకర్తలు, కేరళ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేస్తూ, ప్రతిపక్షాల అక్రమ ఆందోళనను ఖండిస్తూ గూడూరులోని వర్తకులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అంగడ్లు మూసివేసి తమ నిరసన తెలియజేశారు

గూడూరు మున్సిపల్ కార్మికులు సుమారు మూడువందల మధ్యాహ్నం వరకూ పనిచేశారు

సాయంత్రం శ్రీ వి హెచ్ వెంకయ్య (మునిసిపల్ కార్మికులు) గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది సభలో కేరళ పరిస్థితులపై శ్రీ అంతోటి మణయ్య, పద్మనాభన్ గారలు ఉపన్యసించారు.

"కేరళలో ప్రతిపక్షాల రాజ్యాంగ పట్ల విధ్వంసక చర్యలను ఖండిస్తూ ఈ విషయంలో కేంద్రం జోక్యం కలిగించుకోరాదని కోరుతున్నాము" అని సభలో తీర్మానించారు

కామర్సు గ్రూప్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూలై 20

1959 ఏప్రిల్‌లో జరిగిన ఆంధ్రప్రభుత్వం వారి పాంకేతిక పరీక్షల్లో కామర్సు గ్రూపులో ఈ కింద పేర్కొన్న వారు ఉత్తీర్ణులయ్యారు

కమర్షియల్ ప్రాక్టీస్-లోయర్

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి

రాజమండ్రి 1868
విజయవాడ లేదు
గుంటూరు 4847 4848
కడప 6059 6061

హాయ్యర్

ప్రథమశ్రేణి

కాకినాడ 1185

ద్వితీయ శ్రేణి

కాకినాడ 1186
రాజమండ్రి 1806

కమర్షియల్ - జాగ్రఫీ లోయర్

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి

విజయవాడ లేదు
గుంటూరు 4414

హాయ్యరు

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి

రాజమండ్రి 1806 1916

బ్యాంకింగ్ - లోయర్

ప్రథమశ్రేణి

అనంతపురం 5759

ద్వితీయశ్రేణి

విజయనగరం లేదు
రాజమండ్రి 1841
ఏలూరు 2465
విజయవాడ 8550
కడప 5984.
అనంతపురం 5755 56 58.
గుంటూరు 4847.

బ్యాంకింగ్ - హాయ్యర్

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి

రాజమండ్రి 1806
ఏలూరు 2126
ఒంగోలు 2466
గుంటూరు 4414.
కడప 6012

ఎకౌంటెన్సీ - లోయర్

ప్రథమశ్రేణి

కాకినాడ 6907

ద్వితీయశ్రేణి

విశాఖపట్నం 6052
కాకినాడ 1184
రాజమండ్రి లేదు
ఏలూరు లేదు
ఒంగోలు 2470 2471
విజయవాడ 8578 8578 8686
గుంటూరు 4198 4848 4850.
కొత్తపట్నం లేదు
ఒంగోలు లేదు
కర్నూలు లేదు
అనంతపురం 5725 5755 5759 5818
కడప 5889 నుండి 5894 6045 6049 6050 6058 6060 6061 6062
తిరుపతి లేదు
కాకినాడ 6908

హాయ్యర్

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి

విజయనగరం 231 23 26 29 47 52 ఎ
విశాఖపట్నం 642 48 45 49 51 54
కాకినాడ 1188 88
అమలాపురం లేదు
రాజమండ్రి 1807
ఏలూరు 1926
భీమవరం 2461 నుండి 64
మచిలీపట్నం లేదు
విజయవాడ 8278 80 586 81 57 58 59 72
గుంటూరు 4466
కొత్తపట్నం 4779
ఒంగోలు 4918 55.
నెల్లూరు లేదు.
కర్నూలు 5458 నుండి 62 84
అనంతపురం 5819 22 నుండి 28
కడప 6009 10 11 51 52
తిరుపతి లేదు
తిరుపతి 6888 ఎ
హైదరాబాద్ 6408 09 14 90 506

విద్యాశాఖ, జూలై 20

"భారతదేశంలో 18 కళాశాలలో పరిశోధన చేస్తున్న కాంగ్రెసువాళ్ళు, ఒకరాష్ట్రంలో తమకిష్టమైన కేబినెట్ కూలిపోయేటట్టు కాళ్ళాంగాళ్ళు కాలదన్నడం మరొకటి పెద్దాపురం పాపిశెట్టి యూత్ లీగ సంఘంవారు ప్రకటించి తెలియ చేస్తూ తీర్మానించారు

హైదరాబాద్, జూలై 22

హైదరాబాద్ నగరంలో అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ సమావేశమవుతున్నట్టు అంధ్రభాషా సమితి అధ్యక్షులు శ్రీ కట్టా వెంకటరంగయ్య, అధ్యక్షులుగా ఎన్నికయ్యారు

ఈ గ్రంథాలయం 1901 లో స్థాపించబడింది

ఉపాధ్యక్షులుగా శ్రీ కాళోజి నారాయణరావు, కాం ఏ వి రావు గారు ఎన్నికయ్యారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వెంకట్రావయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ ఇరుకపల్లి కృష్ణశాస్త్రి ఎన్నికయ్యారు

చాంపియన్
సుకరమైన ఇంకుపిన్ పైనికి ఇబ్బందిలేదు

పాప్లిన్సు
షర్టింగులు
పెర్సియాలో ధోవతులు
ప్రింటెడ్ వాయిల్సు & లాన్స్
SANFORIZED
రైవుద్ మిల్స్ లిమిటెడ్,
అహమ్మదాబాద్

2000 మంది సింగరేణి గని కార్మికుల ఊరేగింపు

కొత్తగూడెం, జూలై 21

కేరళ జాతీయోత్సవం సందర్భంగా సింగరేణి కార్మికుల సర్కులర్స్ యూనియన్ ఆధ్వర్యాన జూలై 19 న శనివారం ఉదయం 9 గంటలకు 12 గంటల వరకు రెండు వేల మంది స్త్రీలు, పురుష కార్మికులు ఊరేగింపు చేశారు ఊరేగింపు కాలనీకు సమీపాన దూరం కట్టడం లోని ముఖ్యమార్గాల గుండా జరిగింది

సాయంత్రం యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగిన బహిరంగ సభకు ఉపాధ్యక్షులు శ్రీ పర్సా సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు శ్రీ పర్సా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ లోకయ్యగార్లు కేరళ పరిస్థితి వివరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తీర్మానం భారతదేశంలో ప్రజాస్వామ్య ఉద్యమానికే కొప్పు ముప్పు అని హెచ్చరిస్తూ, కేరళలో కేంద్ర ప్రభుత్వం జోక్యం కలుగజేయాలనడం ప్రధాని నెహ్రూను కోరడం పరిణామం తీర్మానించారు

తిర్యాక్ శ్రీ యం భాస్కరరావు గారు "తీ - నిరోధ" అను ఏకపాత్రాభినయాన్ని ప్రదర్శించారు.

నర్సరావుపేటలో కార్మికుల సమ్మె

నర్సరావుపేట, జూలై 22

కేరళ జాతీయోత్సవం సందర్భంలో నిన్న నర్సరావుపేట మున్సిపల్ కార్మికులు, రిక్షా కార్మికులు నిన్న ఒకరోజు సమ్మెచేశారు కాంగ్రెసు కమిటీలో ఊరేగింపు జరిగింది స్త్రీలతో సహా మున్సిపల్ కార్మికులు, రిక్షా కార్మికులు, యితరులు పాల్గొన్నారు "కేరళ ప్రభుత్వం రద్దుచేయాలి", "కేరళలో కేంద్రం జోక్యం చేయరాదు" మొదలగు నినాదాలతో పట్టణ వీధులలో ఊరేగింపు జరగుతుండగా, కేరళకుండి (స్టేలక్ జిల్లా) కాట్పరిశ్రమ వ్యాపారం నిమిత్తమై వచ్చిన ఒక ముస్లిం వ్యాపారస్తుడు పూర్తిగా ఊరేగింపులో పాల్గొని అందరిని పులకింపచేశారు

సాయంత్రం గాంధీనగరులో బహిరంగసభ జరిగింది మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ బోయిగా ప్రభాకరం అధ్యక్షత వహించారు సభలో కార్మికుల తరఫున శ్రీయుతులు అడిబాలనారాయణగారు, తాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ పెడిపల్లి శ్రీరాములు, శ్రీ కాపు నేని వెంకటేశ్వరరావు ప్రసంగించారు కేరళలో కేంద్ర జోక్యాన్ని నిరసిస్తూ సభలో తీర్మానించారు

పట్టణంలో అన్ని కార్యాలయాలనుండి వర్తకులు 200 పోస్టుకార్డులద్వారా కేంద్రం జోక్యాన్ని ఖండిస్తూ ప్రధాని నెహ్రూగారికి విజ్ఞప్తులు పంపించారు సుమారు 30 మంది న్యాయవాదులు ఒక ప్రకటనచేస్తూ కేరళలో కేంద్రం జోక్యం అనుచితమని ఖండించారు

అదోని మునిసిపల్ కార్మికుల తీర్మానం

అదోని, జూలై 20

అదోని మునిసిపల్ కర్మచారి యూనియన్ జనరల్ బాడీ సమావేశం శ్రీ చింతల కామయ్యగారి అధ్యక్షతన జరిగింది

కేరళలో మధ్యంతరపు ఎన్నికలు తక్షణమే ప్రధానికి, రాష్ట్రపతికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు

చించినాడ పంచాయితీ

చించినాడ, జూలై 21

"కేరళ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు జరుపుతున్న దౌర్జన్య చర్యలను నిరసన తెలియజేస్తూ, ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేయరాదని, ప్రతిపక్షాలు చేయుచున్న చట్టవిరుద్ధ చర్యలను అరికట్టుటకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ చించినాడ పంచాయితీబోర్డువారు తీర్మానించారు

భద్రాచలం కమ్యూనిస్టు కమిటీ అనుమతి

కూనవరం, జూలై 28

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం కూనవరంలో జరిగింది కేరళలో ప్రతిపక్షాల దుర్మార్గాలను, కాంగ్రెసు "ప్రజా పెట్టుబడి" అని చేసిన పార్లమెంటరీబోర్డు చర్యలను నిరసిస్తూ తీర్మానించారు

బజారు ధరలు

విజయవాడ, జూలై 28

[మధ్యాహ్నం గం 2 వరకు]

బంగారం ధరలు

కుంకుమ:	పాత	119	12 0
	కొత్త	118	8 0
	వరహాలు	79	4 0
కొండి	100 తులములు	194	8 0
	తులము	2	0 0

ధాన్యం ధరలు

24 పెండిలు	క	81	8 0
కంకిపన్నాలు		29	0 0
12 పెండిలు		28	0 0
అక్కుర్తు		27	0 0
తుమ్మ		27	8 0

బియ్యం ధరలు

24 పెండిలు	క	72	0 0
కంకిపన్నాలు		68	0 0
12 పెండిలు		66	0 0
అక్కుర్తు		64	8 0
తుమ్మ		64	8 0

అవరాల ధరలు

మినపపప్పు 240 కొలత		58	8 0
కందిపప్పు		54	0 0
పల్లి పెసలు (పూగాని)		60	0 0
పచ్చి పెసలు 280 కొలత		57	0 0
పచ్చి పెసలు (పెట్టిన)			
శెనగలు (తేలికపాటి)		49	0 0
శెనగలు (పంగాలి)		57	8 0
ఫనియాలు 26 తులాలు		60/-65	0 0
ఉలవలు	29-8-0	43	0 0
ఆవనూనె		65	12 0
పంచదార (వ్యాపారి)		114	0 0
గోధుమపిండి పెద్దవి		88	4 0
చిల్లరి కుడుపు		9	4 0
చెల్లం ,,	6-8-0	9	8 0
మిర్చి ,,	21-0-0	25	0 0
పసుపు ,,		2	2 0
తుంగపండు ,,	11-0-0	15	4 0
నువ్వులనూనె ,,		88	0 0
కొబ్బరినూనె 177 కొలత			
బ్యాయ్యాకులు		67	0 0
గోనాడ		69	0 0
కూపాకు కుడుపు		19	1 0
కర్ర 160 కొలతలు		28	12 0
గొబ్బరికాయలు 1000 కొలతలు		220	0 0
ఉంపలు 100		98	8 0
టీపొడి ఫార్వర్డు		92	0 0
అవుపు		11/-	12 0 0

మీకున్నా - సినిమా తారవలె పుష్పరేకువంటి మృదువైన చర్మము
లక్స్ టాయ్‌లెట్ సబ్బు
సినిమా తారలకు సౌందర్యమునిచ్చేసబ్బు
LTS/P1 XS TL

REX
రెక్స్ "పానీయములలో రాజా"

కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శనలపై దుష్ప్రచారం

శ్రీ రాజేశ్వరరావు ఖండన

హైద్రాబాదు, జూలై 22

భారతప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంలో ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ బల్లపండాల ప్రదర్శన ఏర్పాటు చేయనుండినట్లు కొందరు ప్రచారంచేస్తున్న గాలి వార్తలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు శనివారం ప్రకటన జేశారు.

వారి ప్రకటనలో యిలావుంది

భారత ప్రధాని పండిట్ నెహ్రూగారు ఆంధ్రదేశ పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకొన్నట్లు పత్రికల్లో ప్రకటింపబడింది అందువల్ల, ఈ సందర్భములో కేరళ పరిస్థితిమీద కేంద్ర ప్రభుత్వము అనుసరించుకున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాల ఎదట అందర్నీ తెలియజేయుటకు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం ఏర్పాటు చేసిన ప్రజాప్రదర్శనల కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగింది

ఈ సందర్భంలో ఒక అపోహను తొలగించడం అవసరమని భావిస్తున్నాను ప్రధాని నెహ్రూగారి కల్లజంగాల దూషించడానికి కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు కొందరు తెలిసో, తెలియకో గాలివార్తలను ప్రచారంచేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో ఏమాత్రం సత్యము లేదు కేరళ పరిస్థితి ఎదట అనుసరిస్తున్న హానికరమైన వైఖరిని మార్చుకోవలసిన భారత ప్రధాని నెహ్రూగారికి తెలపడానికే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం తరఫున తెలియజేస్తున్నాను.

కొలంబోరేవు సమ్మె ముగింపు

కొలంబో, జూలై 21

మూడు వారాలుగా కొలంబోరేవులో జరిగినసమ్మె నేడు ముగిసింది కార్మికులలో పనితీరి మూడువారాలుగా ప్రారంభమయింది ఓడలకు సంబంధించిన సుమారు స్తాంలుకూడా తమ సమ్మెను విరమించుకున్నారు.

మధ్యలో ఎన్నికలు జరపడం అసంగతం

కేరళ పరిస్థితిపై ఆంధ్రశాసనసభ మాజీ స్పీకర్ ప్రకటన

నర్సరావుపేట, జూలై 21

"కేరళలో మధ్యకాలంలో ఎన్నికలు జరపాలనడం కాంగ్రెస్ అగ్రనాయకులకు తగనివని చట్టబద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాన్ని విచ్ఛిన్నకర చర్యలద్వారా, రాజ్యాంగ విరుద్ధ పద్ధతులద్వారా తొలగించ పూనుకోవడం పవిత్రమైన మన భారత రాజ్యాంగాన్ని హేళన చేయటమౌతుంది" అని ఆంధ్ర శాసనసభ మాజీస్పీకర్, ప్రస్తుత శాసనసభ్యులు అయిన శ్రీ వల్లపాటి వెంకట్రామయ్యగారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆయన ప్రకటన పూర్తి పాఠం యిలా వుంది

కేరళ రాష్ట్రంలో చట్టబద్ధంగా ఎన్నుకొనబడిన ప్రభుత్వాన్ని విచ్ఛిన్నకర చర్యలద్వారా, రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతులద్వారా తొలగించ పూనుకోవటం, పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని హేళన చేయటమౌతుంది ఏ పరిస్థితిలోనైనా ఇటువంటి అభిప్రాయాలుంటే కాపట్యపద్ధతులో విరాడు తీర్మానం, అభిశంసన తీర్మానాలద్వారా తమ వ్యతిరేకతను వ్యక్తపరచుటకు ఎప్పుడూ అవకాశం వున్నది ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో ప్రతిపక్షాలు, తులత్వవాదుల కలయికలో సాగించుచున్న ఉద్యమం ప్రజాస్వామ్య విధానాలకు, రాజ్యాంగానికి విరుద్ధమైనది ఈ రకమైన పుస్తకములను ప్రోత్సహించటం, మధ్యకాలంలో ఎన్నికలు జరపాలని చెప్పటం కాంగ్రెసు అగ్రనాయకులకు తగనివని ప్రజాతంత్ర వాదులంతా కేరళలో ప్రతిపక్షాలవారి చేతిచిన్నకర చర్యలను నిరసించవలసినదిగా కోరుచున్నాను.

పోలూరూర్ కాలాలా హాతీద గ్రామములో ఎర్ర పూరేగింపు గురించి కచ్చిత తగాదాలో కొట్లాట జరిగింది ఒకరు మరణించారు, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు

అనంతపురం న్యాయవాదుల విజ్ఞప్తి

అనంతపురం, జూలై 22

కేరళలో కేంద్రం జోక్యం కల్పించుకోవాలనదనీ, మధ్యలో ఎన్నికలు జరపాలనడంకూడ సరికాదనీ, అనంతపురం పట్టణంలోని 44 మంది ప్రముఖ న్యాయవాదులు నేడు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు

వారు చేసిన విజ్ఞప్తిలో ఇలా ఉంది ప్రజలచే ఎన్నికయిన ప్రస్తుత కేరళ ప్రభుత్వం గడువు పూర్తి అయ్యేవరకు పరిపాలనచేసేవరకూ నిరాకరించడం మంచిదికాదు ఉభయపక్షాల అభిప్రాయాలు చెప్పు పెట్టినప్పుడు ఎన్నికలు ప్రశాంతంగా జరిపించడం అసాధ్యమైన విషయం. కమ్యూనిస్టుపార్టీ మళ్ళీ ఎన్నికల్లో గెల్చి, ఇదేవిధంగా పరిపాలన సాగించినట్లయితే, కాంగ్రెసు మళ్ళీ ఉద్యమం ప్రారంభిస్తుందని శ్రీ లాల్ బెదరిస్తున్నాడు ఈ సమయంలో కేరళలో ఏ ప్రభుత్వమూ పట్టుమని ఏడాదిపాటైనా నిలదొక్కలేదు మళ్ళీ ఎన్నికలు జరిపినా స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయగలమని ప్రతిపక్షాలు వాగ్దానం చేయలేక పోతున్నవి పైగా దౌర్జన్యంలో అల్లరులు రెచ్చగొడితే, కాలపరిమితి లేకుండా ఎన్నికలు జరిపించవచ్చునని భావం ప్రజల్లో కలుగుతుంది.

సంతకంచేసిన న్యాయవాదుల పేర్లు

శ్రీయుతులు యస్. శ్రీనివాసులు, గోవిందరెడ్డి, జి సి రామప్ప, సుబ్రహ్మణ్యం, కె హనుమంతరావు, జగన్నాథరావు, టి హనుమంతరావు, చందుపాపా, సుబ్బరామయ్య, రాజశేఖరరెడ్డి, కృష్ణమూర్తి, వరదారావు, చిదంబరయ్య, సిద్దన్న, డి డి. శ్రీనివాసరావు, జి వరసింహులు, సత్యనారాయణరావు, సీతారామరావు, గోవిందరావు, వరసింహాచారి, రంగనాథం, రామలింగారెడ్డి, నరసింహమూర్తి, సి. వరసింహులు, రామనాథరావు, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, శేషాచారి, జయరాం, సాంబశాస్త్రి, నరసింగరావు, కృష్ణారావు, వి నరసింహారెడ్డి, బుగ్గన్న, ప్రభాకరరెడ్డి, సీతారాములు, శంకరరావు, ఓబుళేశప్ప, వెంకోబ రావు, వరసింహులు, శ్రీరాములు, అశ్వర్థప్ప, రంగారెడ్డిగార్లు

యు పి రాష్ట్రసభ సామ్యవాదపార్టీ, నాయకుడు శ్రీ రాజనారాయణసింగ్ ఒక ప్రకటనద్వారా కేరళలో తిరిగి ఎన్నికలు జరపవలసిందేనన్నారు

శిఖరాగ్ర సమావేశంపై క్రుశ్చేవ్ అభిప్రాయం

వార్సా, జూలై 21

పోలెండు రాజధాని వార్సాలోని సోవియట్ రాయబార కార్యాలయంలో జరిగిన ఒకవిందుసందర్భంలో పత్రికా విలేఖరులు, శిఖరాగ్ర సమావేశం జరుగుతుందనే అనుకుంటున్నారా అని క్రుశ్చేవ్‌ని అడిగారు

"లండన్‌కు బ్రిటిష్ప్రధాని మాక్మిలన్ మాస్కో వచ్చినప్పుడు, ఆయనతో హృదయపూర్వకమైన సంభాషణలు జరిగాయి శిఖరాగ్ర సమావేశం జరగడం అనేదిమామీద ఆధారపడితే, ఆ సమావేశం తప్పకుండా జరుగుతుందనేందుకు కారణం కంపేసాం లేదు" అని క్రుశ్చేవ్ జవాబు చెప్పారు

అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం గురించి ఏమనుకుంటున్నారని విలేఖరులు అడిగారు తానేమీ అనుకోవడం లేదని క్రుశ్చేవ్ జవాబు చెప్పారు

కార్యే, స్వీడన్, డెన్మార్క్ దేశాలలో తన పర్యటన కార్యక్రమాన్ని రద్దుచేసుకోవడం గురించి విలేఖరులు ప్రశ్నించారు.

అతిథి మర్యాద తెలియని దేశాలకు వెళ్ళడం ఎందుకని క్రుశ్చేవ్ చెప్పారు "ఆ దేశాలకు నేను వెళ్ళడం (అతిథి దోపిడీదారులు) అవుతుందనుకోను. ఏ దేశాలైతే వెళ్ళడంవల్ల కాంతికి దోహదం కలుగుతుందో ఆ దేశాలకు మాత్రమే వెళ్ళాలని నా ఉద్దేశం" అని కూడా అన్నారు

క్రుశ్చేవ్ దంపతులకు వ్యతిరేకంగా వార్సా, స్వీడన్, డెన్మార్క్ దేశాల్లో పత్రికలుగా అనుకూల వాతావరణం సృష్టించారని 'టాస్' వార్తా సంస్థ మాస్కోలో ఒక ప్రకటన చేసింది.

దివి తాలూకాలోని 12 గ్రామాలు తెనాలి తాలూకాకు మార్పిడి

హైద్రాబాదు, జూలై 22

కృష్ణాజిల్లా దివితాలూకాలోని క్రింది 12 గ్రామాలను తెనాలి తాలూకాకు మారుస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

నుగ్గులంక, చింతలలంక, గాజుల్లంక, పోతార్లంక, తోకలపాలెం, సూర్యతాపరి, తురకపాలెం, శివరాంపురం, తిప్పలపట్ట, కిడ్కింధపాలెం, తడేలపూడి, జువ్వలపాలెం.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 22

పార్లమెంటు సమావేశం ప్రారంభమయ్యే సందర్భంలో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ఆగస్టు ఒకటవ తేదీన ఏర్పాటు చేసినట్లు నేడిక్కడ ప్రకటించబడింది కేరళ తదితర సమస్యలపై ప్రధాని నెహ్రూ మాట్లాడతారని తెలుస్తోంది.

రావు, వరసింహశాస్త్రి, సి ఎ నరసింహులు, శ్రీరాములు, అశ్వర్థప్ప, రంగారెడ్డిగార్లు

పొలాలు బీడుపెట్టడం జాతీయ వ్యతిరేక చర్య!

కుట్టనాడ్ భూస్వాముల వైఖరికి గోపాలన్ నిరసన

తిరువనంతపురం, జూలై 20

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం తొలగిపోయేదాక, తమ భూములను బీడు పెట్టాలని కట్టనాడ్ భూస్వాములు చేసిన నిర్ణయం జాతీయ వ్యతిరేకమైనదని అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ ఎ కె గోపాలన్ మొన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు

ఆహారోత్పత్తిని పెంచడానికి దేశవ్యాప్తంగా జరుగుతున్న కృషిని భూస్వాములు యిలా భగ్నంచేయడం దారుణమని శ్రీ గోపాలన్ ఖండించారు

వారింకా ఇలా అన్నారు

అభ్యుదయ కాముకులను ప్రతిఘటించడానికి అభివృద్ధినిరోధకులు చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రమూ, కాంగ్రెసు పార్టీ మద్దతిస్తే యిది జాతికే విపత్తుగా పరిణమించడం తథ్యం

కట్టనాడు కేరళలో వరిపండే ప్రాంతాలలో ప్రధానమయినది. ఈ భూములను బీడుపెడితే కేరళకు అన్యాయంగా కారుచౌక బియ్యానికి కరువుతో కొరత ఏర్పడుతుంది దేశక్షేమాన్ని కేరళ ప్రజలన్నవు కోరకూడదా?

ఉత్పత్తి సాధనాలపై కొందరికలగుత్తాధిపత్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వంచేసే ప్రయత్నాలకు ప్రతీకారంగా అసలు ఉత్పత్తిని తగ్గించడానికి స్వార్థపరవర్గాలు పూనుకోవడంవేరుగా నేడు తలఎత్తుతున్న ఒక కూతవ పరిణామం పంచవర్ష ప్రణాళికలను జయప్రదంగా అమలు జరపాలని కోరే కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈ వర్గాల దాడిని ధైర్యంగా ఎదుర్కొని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలి"

ఈ నెల 24వ కిసాన్ దినం' జరిపి ఆరోజు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కేరళ కిసాన్ కాంగ్రెసు చేసిన నిర్ణయాన్ని గురించి శ్రీ గోపాలన్ ప్రస్తావిస్తూ, ఈ నిర్ణయానికి, రాష్ట్రంలోని రైతులకు ఏలాటి సంబంధం లేదని అన్నారు కిసాన్ కాంగ్రెసు నిజంగా ఆరోజు 'కిసాన్ దినమే' జరిపితే, కర్షక సంఘం (కిసాన్‌సభ) ఆ రోజున రైతు ప్రదర్శనలు ఏర్పాటు చేసి, శాంతంగా రైతులు ఎవరి పక్షంలో వున్నారో వ్యక్తంచేస్తారని అన్నారు.

రాష్ట్రపతికి ఇందుపల్లి పంచాయితీ విజ్ఞప్తి

ఇందుపల్లి, జూలై 22

కృష్ణాజిల్లా ఇందుపల్లి గ్రామ పంచాయితీబోర్డు నేడు సమావేశమై కేరళలో కేంద్రం జోక్యం పనికిరాదని రాష్ట్రపతికి విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం చేసింది

పరిపాలన స్తంభింపజేస్తారట!

పద్మనాభన్ ప్రకటన

తిరువనంతపురం, జూలై 22

కేరళప్రభుత్వ పరిపాలనను అన్ని స్థాయిల్లోనూ పూర్తిగా నిచ్చిన్నం చేయాల్సిందిగానూ, ఉద్యమాన్ని ప్రతి గ్రామంలోనూ తాలూకాలోనూ ఉధృతం చేయాల్సిందిగానూ తాను పిలుపు ఇస్తానని శ్రీ మన్నాన్ పద్మనాభన్, ఢిల్లీ నుండి తిరిగి రాగానే, పత్రికలవారికి చెప్పారు.

కమ్యూనిస్టు తరదాధీతుల సహాయార్థం భారత రెడ్‌క్రాస్ సొసైటీ వారు మందులు పంపించారు

విశాఖపట్నంలో రిక్షా, మునిసిపల్ కార్మికుల సమ్మె

విశాఖపట్నం, జూలై 22

కేరళ దినోత్సవసంబంధంగా నిన్న 800 మంది రిక్షా కార్మికులు, 600 మంది మునిసిపల్ కార్మికులు సమ్మెచేశారు హిందుస్తాన్ షిప్ యార్డులో కంట్రాక్టర్లక్రింద పనిచేస్తున్న కార్మికులుకూడా ఒకగంట సమ్మెచేశారు

మునిసిపల్ కార్మికులు అనుబంధ రంగంలోవున్న యూనిఫారంలను ధరించారు వీరుగాక షిప్‌యార్డులో చెందిన కొంతమంది కార్మికులు మొత్తం 1500 మంది నిన్న పట్టణ ప్రధాన వీధులనుండి ఊరేగింపు జరిపారు కేరళలో కేంద్రం జోక్యం కల్పించుకోరాదని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, సంఘ వ్యతిరేక చర్యలను కట్టిపెట్టి, కేరళ ప్రతిపక్ష పార్టీలు అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులకు పూనుకోవాలని మున్నగు నినాదాలు యిచ్చారు

ప్రదర్శన అనంతరం బహిరంగసభలో సభ జరిగింది సభకు కట్టుగ్రేడ్ యూనియన్, కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ యం. వి భద్రంగారు అధ్యక్షత వహించారు

విజయవంతముగా ప్రదర్శింపబడుచున్న కేంద్రాలు

విజయవాడ	—	కైహింద్	—	విశాఖపట్నం	—	లక్ష్మి
విజయనగరం	—	పూర్ణా	—	ఏలూరు	—	వెంకటేశ్వర
గుంటూరు	—	న్యూఎంపైర్	—	రాజమండ్రి	—	శ్యామల
కాకినాడ	—	సత్యగౌరి	—	నెల్లూరు	—	మణి

నేటినుండి: హోస్పేట — శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్‌లో
30-7-59 నుండి గురువారం — గౌరీశంకర్‌లో

నేటి నుండి గొప్ప ప్రారంభం
విశాఖపట్నం - సరస్వతీ పిక్చర్ ప్యాలెస్‌లో
మిస్టర్ బి. డి. మిల్లిన
ది టెన్ కమాండ్‌మెంట్స్
A PARAMOUNT RELEASE
THE TEN COMMANDMENTS
VISTAVISION TECHNICOLOR
రోజూ 3 ఆటలు సాయంత్రం 6.30 రాత్రి 9.30 లకు
ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల ఆటకలదు మొదటి మూడు క్లాసులకు అడ్వాన్సు బుకింగ్ ప్రతిరోజూ ఉదయం 9 నుండి 12 గంటల వరకు కలదు
హెచ్చింపురేట్లు: రు 3, 1-86, 1-50, 0-94, 0-61
ఈ చిత్రం ప్రదర్శించినంతకాలం ప్రీటు కన్సెషన్లు చెల్లనేరవు



సంపాదకవర్గం: కొమర్రాజు వెంకటలక్ష్మణరావు (అధ్యక్షులు), కాళ్లకూరి నారాయణరావు, పేరుమాలి బలరామమూర్తి, విశాలాంధ్ర విద్యాసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాళ్లకూరి నారాయణరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 3